Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
శుక్రవారం | 28 జూన్ 2024 | పేజీలు 8

## వైసీపీ ఆఫీసులకు నోటీసులపై తీర్పు రిజర్వ్




**కడప బ్యూరో సూర్య వాస్తవం:** ఏపీలోని రాష్ట్రంలోని 16 వైసీపీ కార్యాలయాలకు అధికారులు నోటీసులు ఇవ్వడంపై ఆ పార్టీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేశారు. తీర్పు వచ్చే వరకు స్టేటస్ కో కొనసాగుతుందని తెలిపారు. కాగా వైసీపీ ఆఫీసులను అనుమతుల్లేకుండా కడుతున్నారని, ఎందుకు కూల్చకూడదో చెప్పాలంటూ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు హై కోర్టు తీర్పు ఏ విధంగా ఉంటుందో చూడాల్సి ఉంది.

## పిసీసీ అధ్యక్షురాలిని కలసిన పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే




**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు గురువారం హైదరాబాద్ లోని లోటస్ పాండ్ నందు పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆమెకు బొకే అందజేశారు. త్వరలోనే ఏర్పాటు చేయనున్న చిత్తూరు జిల్లా నూతన కమిటీ నియామకంపై కూడా మంతనాలు చేశారు. పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి ఎం ఎస్ బాబు పని చేయాలని, రానున్నది కాంగ్రెస్ పార్టీ అని, కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని షర్మిల పేర్కొన్నారు. ఎమ్మెస్ బాబుతో పాటు తవణంపల్లి ఎంపీపీ పుణ్య సముద్రం రవి, జిల్లా బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు పిబి లక్ష్మీ ప్రసన్న , యాదమరి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం

వివరాలు 2లో

-త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

-నూతన బస్సును ప్రారంభించిన రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## తాగునీటి ఎద్దడిని నివారించండి



### - ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకి ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల ఆదేశాలు

**అనంతపురం, సూర్య వాస్తవం:** ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని తక్షణమే నివారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ఉరవకొండ పట్టణంలోని 21 వార్డులలో నెలకొన్న తాగునీటి ఎద్దడి తన దృష్టికి రాగా మంత్రి తక్షణమే స్పందించారు. గురువారం విజయవాడ నుంచి ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాషాతో మంత్రి మాట్లాడారు. ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని నివారించాలని, పట్టణంలోని 21 వార్డులకు ట్యాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈతో ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అందుబాటులో ఉన్న నిధులతో ఉరవకొండ పట్టణంలో వెంటనే తాగునీటి ఎద్దడిని నివారించాలని, పట్టణంలో ఉన్న వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

## చిరు వ్యాపారాల దగ్గర సుంకం వసూలు చేయకండి

-మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



వివరాలు 2లో

# చిరు వ్యాపారాల దగ్గర సుంకం వసూలు చేయకండి

**-మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో పాల్గొన్నారు అనంతరం గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కొంతమంది గతంలో నాపై లేనిపోని ఆరోపణలు చేసి మధ్య.తరగతి కుటుంబాలను ఇబ్బంది పెడతారని లేనిపోని ఆరోపణలు చేశారు ఆరోపణలు ఎవరు నమ్మకుండా నాపై నమ్మకాన్ని ఉంచి నాకు ఓటు వేసినందుకుగాను నేను ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వారిని.అందుకోసం మధ్యతరగతి కుటుంబంలో ఉంటే వారి బాధలు తెలుస్తాయన్నారు.గుంతకల్లు పట్టణంలో తోపుడు బండ్లు దగ్గర సుంకం వసూలు చేయకూడదని అధికారులకు తెలియజేశారు ఎందుకంటే రోజంతా. కష్టపడితే వారి సంపాదించేది 300 నుండి 500 రూపాయలు సంపాదిస్తారు అందులో కూడా 50 రూపాయలు సుంకం కడితే. వారి సంపాదన తక్కువ అవుతున్నది మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషం చూడాలని ఉద్దేశంతోనే. మీరు ఎవరేగాని రోడ్డుకు ఇరువైపులా తోపుడుబండ్ల వారితో సుంకము. వసులు చేయకండి అని అధికారులకు శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం తెలియజేశారు.

# అవినీతిలో పెట్రేగిపోయిన వైవియు విసి, రిజిస్ట్రార్‌లను శిక్షించాలి: టిఎన్ఎస్ఎఫ్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:**యోగి వేమన విశ్వవిద్యాలయం విద్యను అదోగతి చేస్తూ కనివిని ఎరుగని రీతిలో అక్రమాలు అవినీతి చేసిన ప్రస్తుత వైవియు విసి చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య మరియు వీరిని ముందుండి నడిపిస్తున్న ఆర్కి టెక్చర్ రిజిస్ట్రార్ ఈ. సి. సురేంద్రనాథ్ రెడ్డిలపై సిఐడి విచారణ జరిగించాలని గురువారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ డిమాండ్ చేశారు. యోగివేమన యూనివర్సిటీ నందు చేసిన అక్రమ నియామకాలు, ఆర్థిక అవకతవకలు, విద్య ప్రమాణాలు దిగజార్చడం, అవినీతి మరియు సొంత పనులకు ప్రభుత్వ వివాహనాలను వినియోగంపై వివరణ ఇవ్వాలని టిఎన్ఎస్ఎఫ్ బృందం వైవియు లో పర్యటించారు. రిజిస్టర్ నిర్లక్ష్య వైఖరి సమాధానాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హమీద్, సమీర్, అధికార ప్రతినిధి సిద్ధార్థ, ఫరీద్, శ్రీను, చెన్నకేశవ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం

**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ నందు రాయచోటి నుంచి తిరుపతికి నూతన సూపర్ లగ్జరీ బస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రయాణికుల కోసం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నూతన బస్సులు కొనుగోలు చేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడాశాఖ మంత్రిగా కీలకశాఖలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, యువనాయకులు నారా లోకేష్ బాబు గారికి ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి డిపో నుంచి మొదటిసారిగా రాయచోటి నుంచి తిరుపతికి సూపర్ లగ్జరీ సర్వీసులు ప్రారంభించడం ఇదే మొదటిసారి అన్నారు. ఈ బస్సు ఉదయం రాయచోటి నుంచి 7:30 గంటలకు బయలుదేరి 10 30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఉదయం11 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి 2:00 గంటలకు రాయచోటి చేరుకుంటుంది. మధ్యాహ్నం 2:30 గంటలకు రాయచోటి నుంచి బయలుదేరి సాయంత్రం 5:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. రాత్రి 6: 00 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి రాత్రి 9:00 గంటలకు రాయచోటి చేరుకుంటుంది.ఈ సందర్భంగా మంత్రివర్యులు రాయచోటి బస్టాండ్ ను సందర్శించిన ఆర్టీసీ ఉద్యోగులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన రవాణా అధికారి రాము, రాయచోటి డిపో మేనేజర్ ధనుంజయ, ఆర్టీసీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్స్ బైక్స్ షోరూమ్ ప్రారంభించిన టిడిపి నాయకులు



**రాజంపేట సూర్య వాస్తవం :** రాజంపేట బైపాస్ రోడ్డు నందుయం ఏ సి ఎలక్ట్రానిక్స్ బైక్స్ షోరూమ్ మేనేజ్మెంట్ ఆహ్వానం మేరకు నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న లిలిరైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మరియు సుగావాసి బాలసుబ్రమణ్యం , మేడ విజయ శేఖర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో.నామ హరినాథ్ నామా అజయ్ కుమార్, నామా నరసింహులు,డాక్టర్ సుధాకర్, సుబ్బ నర్సయ్య నాయుడు, మాజా అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, గీతాంజలి రమణ, నాగ సుధాకర్ రెడ్డి,లక్ష్మీనారాయణ, ఇండ్లూర్ నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలుకు యాక్షన్‌ప్లాన్ తయారు చేయాలి

## - జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు

**కడప సూర్య వాస్తవం:** సంపూర్ణత అభియాన్ కార్యక్రమమును జులై 4,2024 నుంచి సెప్టెంబర్ వరకు అమలుకు మూడు నెల్లలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని నీతి ఆయోగ్ సి.ఇ.ఓ. బి.వి.ఆర్. సుబ్రమణ్యం అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుండి నీతి ఆయోగ్ సి.ఇ.ఓ. బి.వి.ఆర్. సుబ్రమణ్యం అందరూ జిల్లా కలెక్టర్ల తో ఆకాంక్షిత బ్లాక్ ప్రోగ్రామ్ కార్యక్రమం క్రింద ఎంపికైన జిల్లా కలెక్టర్లకు " సంపూర్ణత అభియాన్ " మీద వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సి.ఇ.ఓ.బి.వి.ఆర్. సుబ్రమణ్యం మాట్లాడు తూ ఆకాంక్షిత బ్లాక్ ప్రోగ్రామ్ కార్యక్రమం క్రింద ఎంపికైన జిల్లాలు" సంపూర్ణత అభియాన్ "కార్యక్రమమును జులై 4,2024 నుంచి సెప్టెంబర్ వరకు అమలుకు" మూడు నెల్లలా యాక్షన్ ప్లాన్ " తయారు చేయాలన్నారు. ఇందులో భాగముగా ఆరు ముఖ్యమైన ఇండికేటర్స్ ను ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము కింద జిల్లాలో మరియు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద సెలక్ట్ అయిన జమ్మల మడుగు మరియు చింతకొమ్మ మండలలో స్టాచూరేషన్ స్థాయికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. అవి హెల్త్ లో ప్రెగ్నన్ట్ ఉమెన్ సమస్యలు, భాలింత తల్లుల పోషకాహారా సమస్యలు, ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు, వవసాయములో సాయిల్ హెల్త్ కార్డులు,



గ్రామీణభివృద్ధి రంగాలలో (స్వయం సహాయక బృందాలు) గ్రూపలకు బ్యాంకు రుణాలు మొదలగు ఇండికేటర్స్ ఎంపిక చేయడం జరిగిందన్నారు. కడప కలెక్టర్ కార్యాలయం ఎన్. ఐ. సి. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు పాల్గొని సంబంధిత జిల్లా అధికారుల కు సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలుకు త్వరగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఆగష్టు 15 నాటి కల్లా ముఖ్యమైన 6 ఇండికేటర్స్ లను 100 శాతము సాదించాలని ఆదేశించారు. కడప కలెక్టర్ కార్యాలయం ఎన్. ఐ. సి. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సి పి ఓ వెంకట్రావు, డిఆర్డీఏ, ఐ సి డి ఎస్, పి డీలు ఆనంద నాయక్, శ్రీలక్ష్మి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే.నాగరాజు, డిఈఓ అనురాధ, తదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న నార్పల ఎస్సై

**నార్పలసూర్య వాస్తవం:** నార్పల మండల ఎస్సై రాజశేఖర్ రెడ్డి జిల్లా ఎస్పీ గౌతమిశాలి చేతులు మీదుగా గురువారం ప్రశంసా పత్రం అందుకున్నారు. మండల కేంద్రమైన నార్పలలో ఇటీవల సంచలనంగా మారిన చిన్నారి పావని అదృశ్యం కేసులో ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి బృందం తమదైన శైలిలో విచారణ చేసి చిన్నారి పావని పాప తండ్రి గణేష్ చిన్నారిని హత్య చేసి పాడుపడిన బావిలో పడవేశాడు అని తెలుసుకొని సంఘటన జరిగిన రెండు రోజుల్లోనే నిందితున్ని కూడా అరెస్టు చేశారు. గతంలో కూడా రైతుల తోటల్లో డ్రిప్పు పైపులు మోటార్ల చోరీలకు పాల్పడిన దొంగలను కూడా 24 గంటల్లోనే అరెస్టు చేసి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఎస్ఐ రాజశేఖర్ రెడ్డితో పాటు ఎస్సై తోపాటు చిన్నారి హత్య కేసు కేసు విచారణలో పాల్గొన్న పోలీసు బృందానికి కూడా జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత13నెలల్లో నేరాలను అదుపు చేయడంలో ప్రత్యేక ప్రశంసలు పొందడంలో ఎస్ఐ రాజశేఖరరెడ్డి మార్కు ఉంటోంది.



# ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం:** రాష్ట్రంలోని ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని ఏపీ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు. గురువారం విజయవాడలో తెలుగుదేశం జాతీయ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డిని కలిసి ఏపీ మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. అలాగే జీవో నెంబర్ 23 ప్రకారం 010 కింద జీతాలు చెల్లించాలని ఆయన కోరారు. అలాగే ఏపీ మోడల్ స్కూల్ టీచర్లకు హెల్త్ కార్డులు అందజేయాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ ఉద్యోగాలు వదిలి 12 సంవత్సరాల అవుతున్న ఇంతవరకు 010 జీవో గురించి పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు



## గోచర్ వ్యాధి జన్యు లోపంతో బాధపడుతున్న బాలుడు

### -ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు



**సిద్దవటం సూర్య వాస్తవం:** గోచర్ వ్యాధి జన్యు లోపంతో బాధపడుతున్న తమ బాలుడిని ఆదుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. సిద్ధవటం మండలంలోని భాకరాపేట గ్రామంలో ఉండే వినయ్, సుప్రజ ల 15 నెలల కుమారుడు వెంకట రోహిత్ గోచర్ వ్యాధి జన్యు లోపం వల్ల ఏర్పడే వ్యాధితో బాధపడుతున్నాడు. కడుపులో గడ్డ ఏర్పడి బాలుడి ఎదుగుదలకు అడ్డంకిగా మారింది. దీంతో విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. తమ కుమారుడికి బోన్ మారు శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు తెలిపారన్నారు. ఇందుకు దాదాపు 20 లక్షల పైన డబ్బులు ఖర్చు అవుతుందన్నారు. తాము కూలీ పనులు చేసి జీవనం కొనసాగిస్తున్నామని ఈ శస్త్ర చికిత్సకు అవసరమైన డబ్బులు తమ వద్ద లేవన్నారు. కావున తమ బిడ్డ యందు దయవుంచి దాతలు ఆర్థిక సహాయాన్ని అందించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు ఎవరైనా పల్లపోతుల వినయ్ (తండ్రి) ఫోన్ పే నెంబరు : 9392673762 సహాయం అందించాలని వారు కోరారు.

## యానాదులలో కూల్చిన నిర్మాణాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)**రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మంగంపేట యానాదులు నివాసులు ఉండే ఇంటి నిర్మాణాలను బుధవారం ఏపీఎండిసి సంస్థ అక్రమంగా కూల్చివేసిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు బాధితులతో చర్చించారు .ఈ సందర్భంగా ఎటువంటి నోటీసులు అనుమతులు లేకుండా నిర్మాణాలను కూల్చివేయడం అత్యంత దారుణమని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏపీఎండిసి సంస్థ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ఇండ్ల నిర్మాణాలను కూల్చివేయడం దారుణమని అన్నారు. నిజాయితీగా ఉండవలసిన కూటమి ప్రభుత్వం గిరిజనులు అయిన యానాదులపై కక్ష సాధింపుగా నిర్మాణాలను కూల్చడం దారుణమని ఆయన అన్నారు. ఈయనతో పాటు మంగంపేట పారిశ్రామికవేత్త గుత్తి రెడ్డి హరినాద్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి , గజ్జల శ్రీనివాస్ రెడ్డి, భరత్ తో పాటు మంగంపేటకు చెందిన వైసిపి ప్రముఖులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఇటీవల వైఎంఆర్ కాలనీలో మహేశ్వర రెడ్డి అనే యువకుని దారుణంగా హత్య చేసిన కేసులో ముద్దాయి రామచంద్రారెడ్డి త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. గురువారం స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వ్యసనాలకు లోనైనా మృతుడు మహేశ్వర్ రెడ్డి తనను ఎక్కడ చంపుతాడో ననే భయం, అనుమానంతో అతన్ని రామచంద్రారెడ్డి హత్య చేసినట్లు విచారణలో వెల్లడించారని వివరించారు. మహేశ్వర్ రెడ్డి మృతదేహాన్ని హంతకుడు అత్యంత కర్కశంగా మూడు ముక్కలు చేసినట్లు తెలిపారు. కాగా దాదాపు గత 15 సంవత్సరాలుగా నాగరత్నమ్మ తో సహజీవనం చేస్తున్న రామచంద్రారెడ్డి మహేశ్వర రెడ్డి మద్యానికి బానిసై తనను, అతని తల్లిని వేధించే వాడని, తనకు వారు ఇచ్చిన 3లక్షల నగదు తిరిగి ఇస్తే వారు వేరుగా జీవిస్తామని చెప్పడం, తన వద్ద పనిచేసే మహిళతో అక్రమ సంబంధం వున్న నేపథ్యంలో, అతని ప్రవర్తన ఆధారంగా తనను ఏమైన చేస్తాడేమో అనే భయంతో హత్య చేసి, ముక్కలుగా చేశానని అంగీకరించినట్లు వివరించారు. హత్యకు ఉపయోగించిన రాడ్డును, ఇంట్లో వున్న గొడ్డలి, కత్తి ని, రామచంద్రారెడ్డి బైక్ లో వున్న హక్సా బ్లేడ్ ను స్వాధీన పరచుకొని, ఫోరెన్సిక్ కు పంపామని తెలిపారు. కేసులో కృషి చేసిన పోలీసులను రివార్డుకు సిఫార్సు చేస్తామని తెలిపారు. ముద్దాయిని కోర్టు కు హాజరుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీకాంత్, అబ్దుల్ కరీం, వెంకట రమణ, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం ప్రారంభమై 30 సంత్సరాలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం ప్రారంభమై 30 సంత్సరాలు పూర్తయిన సందర్భంగా జన జాతర నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్యమాదిగ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని ఈదుముడి గ్రామంలో జులై 7న నిర్వహించే మాదిగ జనజాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం ప్రారంభమై 30 సంత్సరాలు పూర్తయిన సందర్భంగా సభ నిర్వహిస్తున్నామన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలని ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం సమాజంలోని అన్ని పీడడిత వర్గాలకు అండగా నిలిచిందన్నారు. 1999 నుంచి 2004 వరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగి మాదిగలు లబ్దిపొందారన్నారు. వర్గీకణపై మాల సామాజిక వర్గం సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు వర్గీకరణను కొట్టివేసిందన్నారు. దీనితో 2004 నుంచి 2024 వరకు రెండు దశాబ్దాలపాటు ఉద్యమం కొనసాగుతోందన్నారు. పార్లమెంటులో వర్గీకరణపై చట్టం చేయాలని 20 సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న ఒక ప్రముఖ నాయకుడు మాదిగలను మభ్యపెడుతున్నాడని విమర్శించారు. వందరోజుల్లో వర్గీకరణ చేస్తామన్న బీజేపీ 10 ఏళ్లైన చర్యలు తసుకోలేదని అటువంటి పార్టీతో ఆ నాయకుడు భాగస్వామ్యం కావడం దురదృష్టకరమన్నారు. సుదీర్ఘ ఉద్యమకాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురయ్యాయని 30 సంవత్సరాల పోరాటాన్ని ప్రక్షాళన చేసుకుంటూ నూతన ఉద్యమం నిర్మించు కోవడానికి మాదిగ జనజాతర సభ ద్వారా శ్రీకారం చుడుతామన్నారు. మాదిగలు బహిరంగ సభలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్ఎం రాజా, నాయకులు నరసింహులు, ఎల్లయ్య, పుల్లయ్య, శ్రీనివాస్, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఖాజీపేట సూర్య వాస్తవం:**కడప జిల్లా వ్యాప్తంగా అనుమతి లేకుండా నడుస్తున్న చైతన్య నారాయణ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుగ్గిరెడ్డి.రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు అనంతరం సమస్యలపై జిల్లా విద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మున్నీర్ కు భారత విద్యార్థి సంఘం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఆయనకు సమర్పించారు అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి.రాజశేఖర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ మాట్లాడుతు జిల్లాలో కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యాను వ్యాపారం చేస్తున్నాయని పాఠశాలలోనే పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ సైనిక్ వంటి పేర్లతో అక్రమంగా ఇష్టం వచ్చినట్లు వేల రూపాయలకు వసూలు చేస్తున్నారన్నారు ,ప్రభుత్వ నిబంధనల ను పాటించకుండా అక్రమంగా నడుపుతున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని . అలాగే కడప నగరంలో భగత్ సింగ్ నగర్ లో గల మేధా శ్రీ పాఠశాల ఎలాంటి అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థి తల్లిదండ్రులు నుండి డబ్బు



దోచుకోవడానికి ముఖ్య ఉద్దేశంగా కార్పొరేట్ విద్యసంస్థలు ఉన్నాయి, ఇలాగే ఉంటే భవిష్యత్ లో విద్యార్థులు విద్యకు దూరం అయే పరిస్థితులు ఎదురవుతాయని కాబట్టి అలాంటి విద్యా సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు,ఈ కార్యక్రమాల్లో అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పక్కగా నిర్వహించండి

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**కడప బ్యూరో, సూర్య వాస్తవం:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.గురువారం అమరావతి సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పథక పంపిణీ పై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ సంబంధిత కార్యదర్శులతో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ...పెన్షన్ డిస్బర్సుమెంట్ గైడ్లెన్స్ ప్రకారం పెంచిన పింఛన్లను జులై 1 వ తేదీన వాలంటీర్ల వ్యవస్థ తో కాకుండా. సచివాలయ సిబ్బందితోనే పెన్షన్ల పంపిణీ ఇంటి వద్దే అందజేయాలని ఆదేశించారు. ఏవైనా మిగిలిపోయిన పెన్షన్లు ఉంటే జూలై 2 వ తేదీలోపు ఎట్టి పరిస్థితుల్లో అందింజేయాలని అన్నారు. సచివాలయ ఎంప్లాయ్ లాగిన్ లో 50 మంది తో క్లస్టర్ మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు డెప్యూటేషన్ లో ఉన్నా, సిబ్బంది తక్కువగా ఉన్న చోట్ల ఇతర ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవచ్చునని వీళ్ళకి లాగిన్స్ మండల ప్రజా పరిషత్ లాగిన్ లో ఉంటాయని తెలిపారు.జూలై 29 వ తేదీన తేదీన పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ పెన్షన్ అమౌంట్ విత్ డ్రా చేసి సంబంధిత సిబ్బందికి అందించాలని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో పెన్షన్ అమౌంట్ ను 4000 కి పెంచడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు( ఏప్రిల్ నెల నుంచి ప్రతి నెల చొప్పున)1000 తో కలిపి జులై నెల 4000 తో సహా మొత్తం ప్రతి ఒక్కరికి 7000 రూపాయలు పెన్షన్ దారులకు పంపిణీ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.హెచ్.ఐ.వి, వేరే ఊరులో చదువుకుంటున్న అంగవైకల్యం గల విద్యార్థులకు డి.బి.టి పద్ధతి లోనే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ ఆనంద్ నాయక్, సీపీఓ వెంకటరావు, అనుడా విసి నందన్, ఎల్ డి ఏం జనార్దన్, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి జి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వి.యస్.ముక్తియార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ముక్తియార్ విద్యాసంస్థల ఛైర్మన్, ప్రొద్దుటూరు మాజీ మునిసిపల్ ఛైర్మన్, సేవానిరతి గల ప్రజా నాయకుడు వి.యస్.ముక్తియార్ 64 వ జన్మదినం సందర్భంగా బుధవారం ఆయన స్వగృహం నందు పుష్పగుచ్ఛం అందించి, ఆయన నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, తెలుగుదేశంపార్టీకి మరిన్ని విజయాలు అందించాలని పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.సుబ్బరాజు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డాక్టర్ మచ్చా నాగభూషణం , జి.విమల్, ఎస్.రసూల్, సిజె.సమర, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు.



**తవణంపల్లి సూర్య వాస్తవం:** తవణంపల్లి మండలం తెల్ల గుండ్లపల్లి సమీప హైవే లో గురువారం ముందు వెళుతున్న లారీని కారు ఢీకొనడంతో ఐదు మందికి గాయాలయ్యాయి. నాయుడుపేట టు బెంగళూర్ హైవేలో మహారాష్ట్ర కర్ణాటక బార్డర్ కు సంబంధించిన వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు.తిరుమల దర్శనం చేసుకొని తిరిగి వెళుతున్న సందర్భం గా ముందు వెళ్తున్న లారీని గుర్తిం చకపోవడంతో ఢీకొన్నారు.ఒక వ్యక్తికి తీవ్ర గాయాలై నలుగురు గాయలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు వీరిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. దీనిపై తవణంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఖరీఫ్ సీజన్‌గాను డిఏపి సబ్సిడీపై మంజూరు



**చెన్నూరు, సూర్య వాస్తవం :** మండలంలోని రామన పల్లె రైతు భరోసా కేంద్రానికి ఖరీఫ్2024 సీజన్ 400 బస్తాలు సబ్సిడీపై రైతులకు మంజూరైనట్లు గురువారం గ్రామ వ్యవసాయ సహాయకులు యు సునీల్ అన్నారు, రైతులు రైతు భరోసా కేంద్రాల్లో తమ వద్ద ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకం. ఆధార్ కార్డు మొబైల్ ఫోన్ నెంబర్ తీసుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు తమకు సంబంధించిన పంటలను రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు ,ఆయా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## భార్యను చంపిన భర్త అరెస్ట్

**కురుబలకోట సూర్య వాస్తవం:** కురబలకోట మండలంలో భార్యను హత్య చేసిన భర్తను పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐ సద్గురుడు, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. లక్కసముద్రం పంచాయతీ మేకలవారిపల్లెకు చెందిన లక్ష్మిరెడ్డి అర్ధరాత్రి మద్యం తాగొచ్చి కోడి కోసం భార్యతో గొడవ పడ్డాడు. ఆగ్రహించిన భార్యను కొడవలితో అతికిరాతకంగా నరికి చంపేశాడు. ముది వేడు క్రాస్ వద్ద నిందితుడిని గురు వారం అరెస్టు చేశారు.



# సాంకేతిక విద్యపై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ

**- పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన,**

**- ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.**

**అన్నమయ్య సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లాలోని సంబేపల్లి మండల కేంద్రంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆధునిక బోధనోపకరణాల వినియోగంపై శ్రీ వెంకటేశ పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు గురువారం ఉదయం శిక్షణ ఇచ్చారని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గ్రూప్ లీడర్ శ్రీవాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు టెక్నాలజీతో పాటు పర్యావరణంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దీనితోపాటు వారు పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాల మైదానంలో మొక్కలు నాటడం కూడా జరిగిందన్నారు. కమ్యూనిటీ సర్వీసెస్ ప్రాజెక్టులో భాగంగా ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదివే ట్రిబుల్ ఈ విద్యార్థులు ఈ సామాజిక సేవ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. సాంకేతిక విద్య, మొక్కలు నాటడంతో పాటు బ్లడ్ డొనేషన్ క్యాంపును కూడా వారు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు రెడ్డయ్య రెడ్డి, జయరామ నాయక్, రెడ్డి శేఖర్, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# అపరిశుభ్రత వల్లే విష జ్వరాలు

## -జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ మనోరమ

**సిద్దవటం సూర్య వాస్తవం :** గ్రామాల్లో అపరిశుభ్రంగా ఉండటం వల్ల ప్రజలకు విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ మనోరమ తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబ్ నగర్ లో గురువారం జరుగుతున్న పారిశుద్ధ్య పూడిక తీత పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కడప-చెన్నై ప్రధాన రహదారి లోని మాధ వరం-1 గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ నీరు పోకుండా నీరు నిల్వ ఉండటం వల్ల విష జ్వరాలు సోకుతాయని వెంటనే డ్రైనేజి లోని మురు గు నీరును పూర్తిగా తొలగించాలని జరుగుతున్న పనులను చూసి ఆమె అసహనం వ్యక్తం చేశారు. అందుకే మహేష్ అనే బాలుడికి డెంగ్యూ పాజిటీవ్ నిర్ధారణ అయిందన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లా డుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరూ మీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరూబాధ్యత తీసుకోవాలని పొడిచెత్త, తడిచెత్తను హరిత రాయబారులు వాహనంలో వెయ్యాలని, ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవిద్య, సూపర్వైజర్ రమణయ్య, ఆరోగ్య కార్యకర్త సుజాత, పంచాయతీ కార్యదర్శి లక్ష్మినరసయ్య, ఆశా వర్కర్లు, పరిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి

ఏఐయస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలేశా డిమాండ్ - జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి



**అన్నమయ్య సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐయస్‌బి ) ఆధ్వర్యంలో గురు వారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలేషా మాట్లాడుతూ జిల్లాలోని కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా తమ పాఠశాలల పేర్లతో టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, మెటీరియల్స్ ను ముద్రించి మార్కెట్ ధరలకంటే మూడురెట్లు అధికంగా ఎమ్మార్పీ రేట్లు నిర్ణయించి, టై, బెల్ట్,షూ, యూనిఫామ్ లు కూడా అధిక ధరలతో విద్యాహక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలనే వ్యాపార కేంద్రంగా మార్చి విద్యార్థి తల్లిదండ్రులను దోపిడీకి గురిచేస్తున్నప్పటికి విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వారి దోపిడీకి సహకరిస్తున్నారని మండిపడ్డారు.అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకంటే అధికంగా వసూలు చేస్తూ విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ, కార్పొరేట్ స్కూల్స్ సంబంధించి ప్రైమరీ క్లాసులకు మున్సిపాలిటీలో 11 వేల రూపాయలు, కార్పొరేషన్ లో 12 వేల రూపాయలు, సెకండరీ క్లాసులకు మున్సిపాలిటీలో 15 వేల రూపాయలు, కార్పొరేషన్ లో 18 వేల రూపాయలు ఈ విధమైన ఫీజులను విద్యార్థి, తల్లిదండ్రుల నుండి వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది కానీ ప్రైమరీ క్లాసులకే 25 వేల నుంచి 30 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని,సెకండరీ క్లాసులకు 40 నుంచి 50 వేలు రూపాయలు పైగా వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులు పైన భారాన్ని మోపుతు న్నారని, విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజులు వివ రాలు నోటీసు బోర్డు లో ఉంచాలని నిభందనలు చెపుతున్నప్పటి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో నోటీసు బోర్డులో ఫీజుల వివరాలు ఉంచటం లేదన్నారు.విద్యా హక్కు చట్టం సెక్షన్ 42 ప్రకారం కార్పొరేట్ పాఠశాలలైన చైతన్య, నారాయణ, రవీంద్ర భారతి, కేశవరెడ్డి స్కూల్స్ లో 25% శాతం ఉచిత సీట్లు ఇవ్వాల్సి ఉంది. ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం,బీసీ లకు 6 శాతం, అనాధ,వికలాంగులకు 5 శాతం ఇవ్వాలి. కానీ ఇవ్వకుండా విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని వారు విచారణ వ్యక్తం చేశారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ప్లే గ్రౌండ్ సౌకర్యం కూడా కల్పించడం లేదని, క్వాలిఫైడ్ టీచర్స్ తో తరగతులు నిర్వహించడం లేదనివారుతెలిపారు.కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు పత్రాలపైన, పై తెలిపిన సమస్యలపైన విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి షేక్షావలి శ్రీనివాసులు పాల్గొన్నారు.



కడప ప్రతినిధి సూర్య వాస్తవం : కడప నగరంలోని 14వ డివిజన్ ప్రకాష్ నగర్ చంద్రమౌళి స్కూల్ నందు విద్యార్థులకు ఎమ్మెల్యే మాధవి రెడ్డి పాఠ్యపుస్తకాలు, బ్యాగులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, పోలీట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాస రెడ్డి , పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ఉదయ్, వేణు,తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన మైదుకూరు నియోజకవర్గ ఇంఛార్జి పందిటి మల్హోత్ర



**మైదుకూరు సూర్య వాస్తవం :** పుట్టాసుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజక వర్గ శాసనసభ అభ్యర్థిగా ప్రమాణ స్వీకారంచేసాక మొట్టమొదటిసారినియోజక వర్గంకు రాను న్న సందర్భంలో హైదరాబాద్ లోని కార్యాలయంలో జనసేన మైదుకూరు నియోజకవర్గ ఇంఛార్జి పందిటి మల్హోత్ర మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు( సూర్యవాస్తవం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖమంత్రిమడ్డిపల్లిరాంప్రసాద్‌రెడ్డినిమర్యాదపూర్వకంగాకలిసిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం, ప్రజలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారని ఆయన స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.అలాగేఆమెపార్టీకిచేసినసేవలనుగుర్తించిఆమెకు అభినందనలు తెలియజేశారు. అలాగే ఆమెకు పార్టీలో గుర్తింపు ఉంది అని గుర్తు చేశారు. కష్టపడినవారికి ప్రత్యేక కష్ట పలితం ఉంటుందని ,కార్యకర్తలను తెలుగుదేశం పార్టీకిమరోతగిన బాధితున అప్పగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమినాయకులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## అనుమల గుండం పార్థివ దేహానికి నివాళులర్పించిన బత్యాల



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** రైల్వేకోడూరుపట్టణంలోని సుగుణమ్మ వీధిలో నివసిస్తున్న అనుమలగుండం మురళి ఆకస్మికంగా మృతి చెందారు. బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబత్యాలచంగల్ రాయలు వారి పార్థివదేహానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్, రామకృష్ణ, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు, ముక్కా వరలక్ష్మికి గ్రామ ప్రజలందరూ ఘనంగా ఆహ్వానం

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం స్థానిక పరిధిలోని వెంకట్రాజపల్లి గ్రామంలోని శ్రీ సత్యమ్మ తల్లి దేవాలయమునకు గురువారం గ్రామ ప్రజల అందరూ ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, కుటుంబసభ్యులు, ఆయనతో పాటు సతీమణి ముక్కా వరలక్ష్మి, నూతన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు వచ్చి శ్రీ సత్తెమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. రైల్వే కోడూరు నూతనంగా ఎన్నికైన జనసేన నియోజకవర్గ శాసనసభ్యుడు అరవ శ్రీధర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 20 సంవత్సరాల తర్వాత , నూతనంగా జనసేన తరపున ఎన్నికైన సందర్భంగా,ఏక పత్నివతుడు కాబట్టి మహిళలు, విద్యావంతులు, టిడిపి, బిజెపి జనసేన పార్టీల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేసిన దాతలు



**మైదుకూరు సూర్యవాస్తవం :** మైదుకూరులోని పాతూరులో నివశిస్తున్న ఈశ్వర్ గుండెపోటుతో, అతని భార్య రమాదేవి బ్రెయిన్స్ట్రో ఒకే నెలలో మృతి చెందారు. దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. పిల్లలను ఆదుకోవాలంటూ ఈనెల 16 తేదీ ఆంధ్రజ్యోతి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించి చాలా మంది దాతలు మేమున్నామంటూ ముందుకొచ్చి ఆర్థిక సాయం చేశారు.ఈనేపథ్యంలో మైదుకూరు బీజేపీ నియెజకవర్గఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు రూ.50వేలు,అంగడి శ్రీను అనే వ్యక్తి రూ.2లక్షలు, కూశెట్టి రాయుడు రూ.20 వేలు చిన్నారులకు అందజేశారు. అంతే కాకుండా పొలాల్లో కూలీ పనులకు వెళ్లి జీవనం సాగి స్తున్న మహిళ కూలీలు కూడా ఒక్క రోజు కూలీ డబ్బు లను పిల్లలకు ఆర్థిక సాయంగా అందించారు. ఈ డబ్బు లను పిల్లల భవిష్యత్ కోసం వారి పేరున ఫిక్స్ డిపాజిట్ చేస్తున్నట్లు సమాచారం తెలియజేయడం జరిగింది.



## విద్యార్థులుఅసాంఘికకార్యక్రమాలకు పాల్పడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దు



**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**- యువత మేలుకో- భవితను మలుచుకో- డ్రగ్స్‌ను వదులుకో**
**- డ్రగ్స్ రహిత సమాజం**
**- సంక్షేమానికి సంకేతం**

**మైదుకూరు సూర్య వాస్తవం :** మైదుకూరు లోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమి రెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్సు రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం మాదకద్రగాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి ఎంఎస్ఎస్ ఆధ్వర్యంలో మైదుకూరులోని రాయల్ కూడలి నుండి మానవహారం చేపట్టి ర్యాలీ కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాలు పడకూడదని మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు తమ జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని ఎన్నో కుటుంబాలు వీటి బారిన పడి ఇబ్బందులు పడిన సంఘటనలు మన చుట్టూ నిత్యం చూస్తున్నామని విద్యార్థి దశలో మంచి అలవాట్లకు ఆకర్షితులు కావాలని తల్లిదండ్రుల ఉపాధ్యాయులు జాడలో నడవాలని వారు సూచించారు.డ్రక్స్ వల్ల వచ్చే దుష్ఫలితాలు నిద్రలేమి, తీవ్ర ఆందోళన, విపరీత ధోరణి ,మానసిక క్రుంగు బాటు, కళ్ళు తిరగడం, మత్తుగా ఉండటం, వణుకు, తలనొప్పి, ఆకలి లేకపోవడం, శారీరక, మానసిక స్థితిలో ఆకస్మిక మార్పులు, గందరగోళం, కంటి సమస్యలు, ఒంటరితనం, బరువు తగ్గడం, అధిక రక్తపోటు, గుండె వేగం లో హెచ్చుతగ్గులు, కోపం, చిరాకు, కొత్త స్నేహాలు, అతిస్తాహం, డ్రగ్స్ కొరకు తపించడం, నేర ప్రవృత్తి,అకాస్మిక మరణం వంటివి సంభవిస్తాయని తెలపడం జరిగింది.ప్రస్తుతం సమాజంలో మత్తు పదార్థాల వినియోగం అధికమై చాప కింద నీరు లాగా వినియోగిస్తున్నారని వీటి వాడకాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం మనందరిపై ఉందని మత్తు పదార్థాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే ఈ పరిసర ప్రాంతాలలో విద్యా సంస్థలలో డ్రస్సు వినియోగించే వారి గుర్తించి 14500 ఫిర్యాదు చేసి పోలీస్ వారి దృష్టికి తీసుకు రావాలనితెలిపారు.ఎటువంటిఅసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చట్టరీత్య శిక్షకు అర్హులవుతారని తెలపడం జరిగింది. విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలపడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

### - ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం సూర్య వాస్తవం :** ప్రకృతి వ్యవసాయానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ లు పీఎం అజయ్ పథకం ద్వారా సుమారు 154 మంది రైతులకు డ్రమ్ములు, తార్పాళ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయాన్ని చేసేందుకు మహిళ రైతులు ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాంటి ప్రకృతి వ్యవసాయాన్ని చేసేందుకు వచ్చిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు






సహాయసహకారాలు ఎల్లప్పుడు అందిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ విధంగా అయితే మహిళలు అన్ని రంగాలలో రావాలని ఆశించారో అదేవిధంగా నేడు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు మహిళ రైతులు ముందుకు రావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రకృతి వ్యవసాయాన్ని చేసేందుకు రైతులు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలోజిల్లాజాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, అధికారులు, మహిళ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలి



**మైదుకూరు సూర్య వాస్తవం :** పాఠశాలల్లో డెటాల్ బనేగా స్వస్థ ఇండియా పరిశుభ్రత కార్యక్రమల అమలు తప్పనిసరి :సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబైలైజేషన్ ఆఫీసర్ మిట్టా కేశవ రెడ్డిసమగ్ర శిక్ష ఎమ్ ఐ ఎస్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ ,సార్డ్స్ సోషల్ ఆక్టివిటీస్ ఫర్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ గ్రామాలయ ఆధ్వర్యంలో " డెటాల్ బనేగా స్వస్థ ఇండియా" ప్రాజెక్ట్‌లో భాగంగా ఖాజీపేట, మైదుకూరు, చాపాడు మండలకు చెందిన 75 పాఠశాలల ఉపాధ్యాయులకు మైదుకూరు మండల విద్యా వనరుల కేంద్రంలో , మైదుకూరు మండల విద్యాశాఖ అధికారి పద్మలత అధ్యక్షతన ఒకరోజు హ్యాండ్ వాష్ మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ మిట్టా కేశవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తి గత పరిశుభ్రత, ఆరోగ్యం పై దృష్టి సారించాలనీ బాత్రూం, మరుగుదొడ్లు, ప్రతీరోజూ 2 సార్లు ఆయాలచే శుభ్రం చేయించాలనీ, అవి అపరి శుభ్రంగా వుంటే విద్యార్థుల ఆరోగ్యం, చదువు పై పడే ప్రమాదముందన్నారు. ప్రతీ రోజూ భోజనానికి ముందు, టాయిలెట్ కి తర్వాత డెటాల్ లేదా సబ్బుతో చేతులు కాళ్ళు శుభ్రం చేసుకోవాలి. చేతులు శుభ్ర పరచే 6 రకాల విధానాలు తెలియసేశారు. డెట్టాల్ బనేగా స్వస్థ ఇండియాసమగ్ర శిక్ష ఎమ్ ఐ ఎస్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పాఠశాలను తమ స్వంతంగా భావించి విద్యార్థులను తమ స్వంత పిల్లలుగాభావించాలని,వారిఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతుం డాలనీ, పాఠశాలలలో స్వచ్ఛతా కార్యక్రమం నిరంతరం అమలయ్యేలా చూడాలన్నారు. డిబిఎస్ఐ జిల్లా సమన్వయకర్త విష్ణు వర్ధన్ కార్యక్రమం గూర్చి వివరిస్తూ చేతులు పరిశుభ్రత గురించి కృత్యాలు చేసి చూపించి ఉపాధ్యాయులచే చేయించటం జరిగింది. టీచర్లు ఉత్సాహంగా పాల్గనటం జరిగింది. మైదుకూరు మండల విద్యాశాఖ అధికారి పద్మలత , ఎమ్ ఈ ఓ 2 నరహరిశర్మ కార్యక్రమం ఉద్దేశ్యం,అమలు జరుగుటకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో రిసోర్స్ పర్సన్ గా దేవరాజు జిహెచ్ఎస్ వ్యవహరించారు. డిజిటల్ స్క్రీన్‌పై హ్యాండ్ వాష్ గురించి, ప్రోగ్రాం ఆవశ్యకత గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 75 పాఠశాలలకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ముఖ్య అతిథులుచేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్విష్ణు వర్ధన్, వాలంటీర్ లు రహమతున్నిష ,శివ శంకర్,మోతేఉపేంద్ర,నరేష్ పాల్గొన్నారు





# రైతులకు సెర సంస్థ అధ్వర్యంలో సాగుకు విత్తనాలు పంపిణీ



**నార్పల సూర్యవాస్తవం:** మండలంలోని ముగేతిమ్మంపల్లి రైతులకు సెర స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యలో రైతులకు విత్తనాలు పంపిణీ చేపట్టింది. గురువారం ముగే తిమ్మంపల్లి గ్రామంలో సుజలన్ ఫెడరేషన్ ఆర్థికసాయం సహకారంతో సంస్థ 70శాతం,రైతుల 30శాతం భాగస్వామ్యంతో 11మంది రైతులకు విత్తనాలు పంపించేశారు. ఈసందర్భంగా సెర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్కే స్వామి మాట్లాడుతూ గ్రామంలో నీటి సదుపాయం ఉన్నరైతులకు 6మందిరైతులకు ఒక్కొక్కరికి3కిలోలుచొప్పునకందులు,5 మంది రైతులకు ఒక్కొక్కరికి 2కిలోలు చొప్పున ఆముదం విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. వీరు పంట పండిన తరువాత ఒక్కొక్కరు 2కిలోలు చొప్పున గ్రామంలోని మరికొంత మంది రైతులకు విత్త నం సాగుకు సహకరించాలన్నారు. వీటిని గ్రామ అభివృద్ధి కమిటీ పర్యవేక్షిస్తూదన్నారు. అదేవిధంగా మెట్టసాగురైతులకు కూడా విత్తన పంపిణీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలోసుజలాన్‌ఫెడరేషన్‌ప్రతినిధులు రామకృష్ణ, సురేష్,సెర మండల కోఆర్డినేటర్ నాగభూషణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి జిల్లాలోని ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి



**రైల్వే కోడూరు సూర్య వాస్తవం :** రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డిని రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ని ఏఐటియుసి అనుబంధ సంఘమైన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాజమ్మ ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి,మాదరాజుగంగాధర్ ,రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షురాలు కామ్రేడ్ రత్నమ్మ మండల నాయకులు యశోద కవితఅధ్యక్ష కార్యదర్శులు కలిసి ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌ని, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డిని కలిసి శాలువాతో పూల మాలలుతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు ప్రాంతంలో పనిచేస్తున్నటువంటి ఆశా కార్యకర్తలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ముక్కా రూపనందరెడ్డి , శాసనసభ్యులు అరవ శ్రీధర్ గత ప్రభుత్వములో చేసిన ఒప్పు తప్పులను సరి చేస్తామని ,హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలందరూ ఊపిరి పీల్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలలో మీ సేవలు అద్భుతం

## అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలు - సిబ్బందితో కలిసి భోజనం చేసిన డి.ఐ.జి, ఎస్పీలు



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** ఇటీవలముగిసిన సార్వత్రిక ఎన్నికలలో శ్రమించిన ప్రతీ ఒక్క పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసరు అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి, జిల్లా ఎస్పీ గౌతమిసాలి. తాడిపత్రి ఘటన మినహా యావత్తు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిం చడం సమిష్టి కృషి ఫలితమేనని తెలిపారు. నామినేషన్ల ఘట్టం, పోలింగ్ మరియు కౌంటింగు ప్రక్రియలలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన హెూంగార్డుల నుండీ పోలీసు అధికారులనీ కొనియాడారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో గురువారం నాడు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేసారు... ఆతర్వాత పోలీస్ కన్వెన్సన్ హాలులో సిబ్బంది, అధికారులకు భోజనం ఏర్పాటు చేసి వారితో పాటుడి.ఐ.జి, ఎస్పీలు సిబ్బందికి భోజనం వడ్డించి వారితో కలసి డి.ఐ.జి, ఎస్పీలు భోజనం చేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తి కొనసాగించి జిల్లాను ప్రశాంతంగాఉంచడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మన లక్ష్యమని తెలిపారు. ప్రజలతో మమేకమై మర్యాదగా వ్యవహరించడంతోపాటుపోలీసులపట్ల విశ్వాసం పెంపొందేలాప్రతీఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. హెూదాలు మరిచి సమిష్టిగా పని చేయడమే కాకుండా పరస్పరం గౌరవించుకుందామని పోలీసు సిబ్బందిని డి.ఐ.జి, ఎస్పీలు కోరారు



# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను సన్మానించిన మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా

**మైదుకూరు సూర్య వాస్తవం** : మైదుకూరు శాసనసభ్యులుగా ఎన్నికైన పుట్టా సుధాకర్‌యాదవ్‌ని హైదరాబాద్ లోని ఆయన నివాసం లో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మైదుకూరు ఆర్యవైశ్య సభఅధ్యక్షులుసూరిశెట్టిశివవెంకటప్రసాద్‌గుప్తా, సెక్రటరీ దరిశా వరహాలుగారి సునిల్ ,కోశాధికారి ఏలిశెట్టి గురు ప్రసాద్ ,సభ్యులు గుండా ఆనంద్ ,పబ్బతి వేణు,అయ్యపుశెట్టిసురేంద్ర,నాగేళ్ల శేషుబాబు ,శీకాకొల్లు గోపాల్ పాల్గొన్నారు.



# ప్రతిభగల విద్యార్థులకు మానవతా పురస్కారాలు

## ప్రతిబ గల విద్యార్థులను ప్రోత్సహించడమే మానవతా స్వచ్ఛంద సంస్థ లక్ష్యం

**రాజంపేట టౌన్ (సూర్య వాస్తవం ) :** రాజంపేటలోని ఆకేపాడు హైస్కూల్ నందు అలాగే మందపల్లిలోని హై స్కూల్ నందు పదో తరగతి ఉత్తీర్ణులై అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో వారికి ప్రశంసా పత్రము మెమెంటోఆర్థికసహాయము అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తున్నటువంటి సంస్థ ముఖ్యంగా చనిపోయిన వారికి బాడీ ఫ్రీజర్లు ఉచితంగా ఇవ్వడమే కాకుండా వైకుంఠ రథం ద్వారా రాజంపేట చుట్టుపక్క ప్రజలకు ఎలాంటి ఇబ్బంద లేకుండా అందజేయడం అనేది చాలా మంచి కార్యక్రమం అటువంటి కార్యక్రమంతో పాటు పిల్లల్లో నైపుణ్యం నైతిక విలువలు పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాల సెమినార్స్ నిర్వహించడంతోపాటు ప్రతిబి గల విద్యార్థులు ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాజంపేట పట్టణము మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ హై స్కూల్స్‌లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి గుర్తించి ప్రతిభా అవార్డులు ఇవ్వడం అనేది విద్యార్థిని ప్రోత్సహిం చడంతోపాటు మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదా యకంగా భవిష్యత్తులో వారందరూ కూడా ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి మంచి ఉన్నత విద్యావంతులు అవ్వాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయం అలాగే మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుగా ఈ ఏడాది బాధ్యతలు స్వీకరించిన శ్రీ షేక్ అబ్దుల్లా గారు ఇప్పటికే దాదాపు 140 సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి రికార్డులు బద్దలు కొట్టిన సేవారత్న అబ్దుల్లా అని అన్నారు ఈ కార్యక్ర మంలో మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు ఆకేపాడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రమణయ్య శెట్టి మందపల్లిహైస్కూల్‌ప్రధానోపాధ్యాయులు సుచరిత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఆటపాట హైస్కూల్లో ప్రథమ మార్కులు వచ్చిన ఉమామహేశ్వరి అలాగే మందపల్లిలో హైస్కూల్లో పదో తరగతి ఉత్తమ మార్కులు వచ్చిన శైలజాకు మెమొంటో ప్రశంసా పత్రము మరియు క్యాష్ ప్రైస్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు





# చట్టాల పట్ల ప్రజలకు అవగాహన అవసరం

– న్యాయ విజ్ఞాసదస్సులో జడ్జి నిజాముద్దీన్

**దువ్వూరు, సూర్యవాస్తవం :** పట్టణ ప్రాంత ప్రజలతో పాటుగ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా చట్టాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి నిజాముద్దీన్ పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని పెద్ద సింగనపల్లె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి నిజాముద్దీన్, మైదుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాల వెంకటయ్య, దువ్వూరు మండల డిప్యూటీ తహసిల్దార్ అలీ ఖాన్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మైదుకూరు మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించడం వల్ల గ్రామీణ ప్రజలు చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా ఈ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగ ుతుందన్నారు. ప్రజలు చట్టాలను తెలుసుకోవడం వలన న్యాయాన్ని పొందడం వీలవు తుందన్నారు. పల్లె ప్రాంతాలలో ఇప్పటికే చట్టాల గురించి తెలియక పోవడం వల్ల చాలామంది నష్టపోతున్నారని వారు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరం పరిష్కారం కొరకు రేపు 29వ తేదీన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మైదుకూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. రాజీయే రాజ మార్గం అన్న నినాదంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని తెలిపారు. వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెంట్ లేనిది మోటార్ సైకిల్ నడపరాదని సూచించారు .18 ఏళ్ల లోపల చిన్న పిల్లలకువాహనాలుఇచ్చిన ఎడల వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.కావునపిల్లలకుమోటార్ సైకిల్ ఇవ్వకూడదని సూచించారు .ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్నానబాలశ్రీనివాసులు ,ఎస్. శివరామకృష్ణ, మదిరేపల్లె గ్రామ నాయకులు కారపురెడ్డి సంజీవరెడ్డి, వీఆర్వో జమాల్ బాషా, పెద్ద సింగనపల్లె, మదిరేపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బెటాలియన్ పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన



**సిద్దవటం సూర్యవాస్తవం :** మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్ ఆవరణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా మలేరియా అధికారిణీ డాక్టర్ మనోరమ అకస్మికంగా తనిఖీ చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల తాగునీటి ట్యాంకును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియాల పట్ల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. రాత్రి వేళలో ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలని, ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉండాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలపై విద్యార్థినీ, విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ జ్వరాలు వస్తాయని ప్రతి ఒక్కరూ రాత్రి వేళల్లో ఫుల్ వస్త్రాలను ధరించాలన్నారు. దోమలు రాకుండా మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో వేప పొగను వేస్తే దోమలను నియంత్రణ చేయవచ్చునని తెలియ జేశారు. భోజనం చేసే సమయంలో ప్రతి విద్యార్థి చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ బెటాలియన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి డెంగ్యూ పాజిటీవ్ ఉండటంతో తోటి విద్యార్థులు తీసు కోవాలిస్న జాగ్రతలు, సలహాలు సూచించామన్నారు. బాత్రూములు, టాయిలెట్లను శుభ్రంగా ఉంచు కోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవరం పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవిద్య, సూపర్వైజర్ రమణయ్య, ఆరోగ్య శ్రీ కార్యకర్త సుజాత, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భర్త కొట్టాడని భార్య ఆత్మహత్యాయత్నం

**మదనపల్లెలో సూర్య వాస్తవం:** భర్త కొట్టాడని భార్య విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన బుధవారం రాత్రి మదనపల్లెలో జరిగింది. పోలీసుల కథనం మేరకు మదనపల్లె ఎస్టేట్లో కాపురం ఉంటున్న మహేశ్ భార్య రమాదేవి (22) పిల్లలు అల్లరి చేస్తుండగా మందలించింది. భర్త చూసి కొట్టాడని తీవ్ర మన స్థాపంతో పురు గుల మందు తాగింది. కుటుం బీకులు గమనించి బాధితురాలిని జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు.

# వ్యక్తి ఆత్మహత్య

**చిత్తూరు సూర్య వాస్తవం:** చిత్తూరు నగరంలోని సుందర వీధిలో ఉన్నఓ ప్రైవేట్ లాడ్జిలో కాలనీకి చెందిన శ్రీనివాస్ రెడ్డి(50) ఉరేసుకుని మృతి చెందాడు. లాడ్జి నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వఆసుపత్రిమార్చురీకి తరలించి నట్లువన్టౌన్సీఐవిశ్వనాథరెడ్డి తెలిపారు. అతనికి సంబంధించిన వివరాలు తెలిసినవారు వన్ టౌన్ పోలీసు స్టేషన్లో సమాచారంఇవ్వాలనికోరారు.ఆత్మ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు మండలంలో శెట్టిగుంట ఉప్పరపల్లి గ్రామస్థులు ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలును మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలును మాజీ ఎమ్మెల్యేకు, వైసీపీ నాయకులుకు అందజేశారు.నియోజక వర్గంలోని ప్రజలు అందరూ గంగమ్మ తల్లి కృప వలన సుఖం సంతోషాలుతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, వెంకట్ రెడ్డి,హరి క్రిష్ణ రెడ్డి,రాజారెడ్డి,క్రిష్ణ రెడ్డి, మారె సుకుమార్ వైసీపీ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేల కృషి

**ఎపి రవాణా ,యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని గౌరవ ప్రదంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోయేషన్ అధ్యక్షుడు నరసింహ కుమార్**

**అన్నమయ్య సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా ,యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని రాయచోటి పట్టణం మండిపల్లి భవన్ తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహ కుమార్ ఇతర అసోసియేషన్ ,రెవెన్యు ఉద్యోగులు గౌరవ ప్రదంగా కలిసి పుష్ప బుక్కే లు అందజేసి వారికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రెవెన్యు శాఖలో ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్ళి పరిస్కరించేల కృషి చేయాలనీ వారికీ విజ్ఞప్తి చేశారు.వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి వర్యులు రెవెన్యు ఉద్యోగుల యొక్క న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిస్కరించేల కృషి చేస్తానని భరోసా కల్పించినట్లు అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోయేషన్ అధ్యక్షుడు నరసింహ కుమార్ తెలిపారు



# మీ సేవా సేవలను కొనసాగించాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** మీ సేవా సేవలను కొనసాగించాలని ప్రొద్దుటూరు అర్బన్ మీసేవ కాంట్రాక్టు ఉద్యోగులు కోరారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని కలిసి ప్రొద్దుటూరు మీసేవలలో పనిచేసినటువంటి కాంట్రాక్టు ఉద్యోగులు కలసి శుభాకాంక్షలు తెలిపి, వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. 2004 సంవత్సరం ముందు అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీసేవ కేంద్రాలను ఏర్పాటుచేస్తే, 2019లో వైకాపా ప్రభుత్వం ఆ జీవోను రద్దుచేసి అప్పటికే జీతాలు ఇవ్వకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా తిరిగి మీసేవాలను కొనసాగించాలని ప్రొద్దుటూరు అర్బన్ మీసేవ కాంట్రాక్టు ఉద్యోగులు ఆయనను కోరారు.

# ముక్తియార్కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అయిన వివిఎస్ ముక్తియార్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అయుబ్ఖాన్ఒకప్రకటనలోతెలిపారు.ముక్తియార్ జన్మదినం సందర్భంగా గురువారం ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనను మన ప్రజా సేవా సమితి కార్యవర్గ సభ్యులు శాలువా,బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అయుబ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలలో బలమైన నాయకునిగా ఎదిగి బడుగు, బలహీన వర్గాల తరఫున ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారిని ఆదుకొని మైనార్టీల సమస్యలపై పోరాడుతూ ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని అధికార వైసిపి ఎన్ని ఇబ్బందులు తలపెట్టిన ఎదుర్కొని రాష్ట్రంలోనే బలమైన మైనార్టీ నాయకునిగా నిలబడ్డ ముక్తియార్ సేవలను గుర్తించి అందుకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయనకు ఎమ్మెల్సీపదవి ఇచ్చి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బీటెక్ భాష,సహాయకార్యదర్శిమహేష్, రాజేంద్ర,గౌస్,సభ్యులు యూసుఫ్,జహీర్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# థియేటర్ల వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ హంగామా

**పలమనేరు సూర్య వాస్తవం:** రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన కల్కి చిత్రం విడుదల సందర్భంగా చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలోని రంగమహల్ వద్ద గురువారం ఉదయం అభిమానుల కోసం ఫ్యాన్స్ షో ప్రదర్శించారు. అభిమాన హీరో సినిమా మొదటి ఆట చూడడానికి ప్రభాస్ అభిమానులు రంగమహల్ థియేటర్ వద్ద పోటెత్తారు. థియేటర్ వద్ద బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. పలమనేరులో రంగమహల్, వీవీ మహల్ రెండు థియేటర్లలో సినిమాను ప్రదర్శించారు.

# రక్తదానం చేసిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు

**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** శంకర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సి.వెంకటరాముడు అనే వ్యక్తికి రక్తం తక్కువగా ఉండటంతో బి నెగిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు బి.దామోదర్ చేత సురక్ష బ్లడ్ బ్యాంక్ నందు బి నెగిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



**నార్పల సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పల లోని పెద్దమ్మ స్వామి దేవాలయంలో గురువారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆలయ అర్చ కులు ఘనంగా నిర్వహించారు. గ్రామం ఏర్పడినప్పటి నుంచి పెద్దమ్మ స్వామి దేవాలయంలో విగ్రహం విగ్రహ ప్రతిమలేదనిఅయితే ఆలయ పూజా రులైనశాలివాహకులు ( కుమ్మరులు) సొంతంగా దాదాపు 40 వేల రూపా యలతో వెండి ప్రతిమను తయారు చేపించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని కొలువు తీర్చారు. అమ్మ వారిని కొలువు తీర్చడంతో భక్తులు విరివిగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరంఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

# వైయస్సార్ విగ్రహానికి నివాళి



**చెన్నై కొత్తపల్లి (సూర్య వాస్తవం):** మండల కేంద్రంలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి ఎంపీపీ మజ్జిగ అంజలి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఎవరు ఎన్ని విధాలుగా రెచ్చగొట్టిన గొడవలకు పోవద్దని, ఏ కష్టం వచ్చినా పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. మండల వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తలకోన ఆలయ పాలకమండలి రాజీనామా

**ఎర్రవారిపాల్యం సూర్యవాస్తవం:** ఎర్రవారిపాల్యం మండలం తలకోన సిద్ధేశ్వరస్వామిదేవస్థానం పాలకమండలి సభ్యులు మూకుమ్మడిగా బుధవారం రాజీనామాచేశారు.వైసీపీపాలనలో2022జూన్ 4న ఆలయ ఛైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పాలక మండలి సభ్యులుగా నాగిరెడ్డి, మంజుల, సురేశ్, మధుసూదనశెట్టి, రాజేశ్వరిలు బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలోవారుతమరాజీనామాపత్రాన్నిఈవోఎ.జై కుమార్ కు అందించారు.

# ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దు

# ప్రజలు శాంతియుతంగా ఉండాలి

## మైదుకూరు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు



**ఖాజీపేట సూర్య వాస్తవం :** రాజకీయ నాయకులు వారి అనుచరులు ఇతర పార్టీల వ్యక్తులపై విమర్శలు చేసుకో వద్దని ప్రజలు శాంతి యు తంగా ఉండా లని మైదు కూరు డిఎస్పి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు అనంతరం బుధవారం రోజున ఖాజీపేట పోలీస్ స్టేషన్‌లో సి.ఐ రామా నుజులు ఆధ్వర్యంలో మీడి యా సమావేశం నిర్వహిం చారుఈసమావేశానికి మైదు కూరు డిఎస్పి వెంకటేశ్వర్లు హాజరయ్యారు అనంతరం మైదుకూరు డీఎస్పీ వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో వచ్చిన వ్యాక్యాల కారణంగా శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుం దని ఇరు పార్టీ నాయకులకు పలు సూచనలు జారీ చేశామన్నారు ఎటువంటి సమస్య ఉన్న ఒకరినొకరు విమర్శించకుండా అధికారుల ద్వారా పరిష్కరించు కోవాలన్నారు అలా కాకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు